క్లుప్తంగా

బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

దేవరకొండ: దేవరకొండ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్ష్మీతిరుపతినాయక్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండోసారి దేవరకొండ నుంచి గెలుపొందిన బాలునాయక్‌కు గిరిజన శాఖను కేటాయించాలని ఆమె కోరారు. దేవరకొండకు ఐటీడీఏ మంజూరు చేయాలని అన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

నాగార్జునసాగర్: నందికొండ సమీపంలోని హైదరాబాద్–హాలియా రహదారి వెంట గల వరసిద్ధి వినాయకస్వామి దేవాలయంలో శ్రీకనకదుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, దుర్గాభిషేకం, చండీహోమం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శుక్రవారం వరకు నిర్వహించనున్న ఈ ప్రతిష్ఠాపనోత్సవాలలో భాగంగా నిత్యాన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు జగన్మోహన్ తెలిపారు. శుక్రవారం అమ్మవారి ప్రతిష్ఠ జరగనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నెల్లికల్లు గ్రామానికి చెందిన ప్రొఫెసర్ దామోదర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న హనుమంత్‌రెడ్డి

వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన రెమిడాల వెంకటేష్ మంగళవారం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు తుమ్మలపల్లి హనుమంత్‌రెడ్డి మృతుడి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు.

గ్యారంటీ హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుంది

నల్లగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం క్యాంప్ కార్యాలయంలో గుమ్ముల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోగరి ఆనంద్, బొజ్జ శంకర్, జూకూరి రమేష్, ఇటికాల శ్రీనివాస్, మొరిశెట్టి నాగేశ్వరరావు, ఇటికాల శ్రీకాంత్, జానీ యాదవ్, నల్లగొండ అశోక్, జూలకంటి సైదిరెడ్డి, పోలె జయకుమార్, వంగాల అనిల్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ దేవాలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చింతపల్లి: దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేనావత్ బాలునాయక్ రెండోసారి విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని గట్టు లక్ష్మి మైసమ్మ దేవాలయం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ సభ్యుడు సదానందం, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం యజమానులకు నోటీసులు

సాక్షి ఎఫెక్ట్..

చండూరు: చండూరు మండల కేంద్రంలో ఓ వైన్స్ యజమానులు మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండా మున్సిపాలిటీకి చెందిన మడిగెల్లో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో వారికి మున్సిపల్ కమిషనర్ మణికరణ్ బుధవారం నోటీసులు అందించారు. 'నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణం' శీర్షికన కథనాన్ని బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వైన్స్‌ను మడిగెల నుంచి ఖాళీ చేయాలని ఎక్సైజ్ సీఐ మల్లయ్య సైతం యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే మున్సిపాలిటీ మడిగెల్లో వైన్స్ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ సంతకంతో కూడిన అనుమతి లెటర్‌ను ఎక్కడి నుంచి తెచ్చారనే విషయాన్ని అధికారులు బయటకు పొక్కనివ్వడం లేదు. ఆ లెటర్ ఫోర్జరీనా.. లేక కమిషనర్ సంతకం చేశారా అనేది సందిగ్ధంగా మారింది.

బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



దేవరకొండ సీపీఐ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పల్లా నర్సింహారెడ్డి తదితరులు



నాగార్జునసాగర్: హిల్‌కాలనీలో నివాళులర్పిస్తున్న మాల మహానాడు నేతలు



మిర్యాలగూడ అర్బన్: కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



మిర్యాలగూడ టౌన్: బస్టాండ్‌లో నివాళి అర్పిస్తున్న డిప్యూటీ ఆర్‌ఎం తదితరులు

మిర్యాలగూడ: బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, సామాజిక వేత్త డాక్టర్‌రాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొండేటి శ్రీను, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.

దామరచర్లలో..

దామరచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కందుల నరసింహారెడ్డి, ఎంపీటీసీ కిషన్ నాయక్, వసంత్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్‌లో..

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని సాగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మంద సైదులు, శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులున్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో...

మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం శివశంకర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్, అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి, కార్మిక సంఘాల నాయకులు తదితరులున్నారు.

కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

హాలియాలో..

హాలియా: అనుముల మండల కాంగ్రెస్ యూత్, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మలిగిరెడ్డి లింగారెడ్డి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి పాదిల కృష్ణ, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, అన్నెపాక శ్రీనివాస్. తక్కెళ్లపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో..

మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యనమల సత్యం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మి, జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు హాలియా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చింతమల్ల పాండురంగయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు లకుమాల లింగయ్య, మండల అధ్యక్షుడు చింతమల్ల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, తదితరులున్నారు.

చల్మారెడ్డిగూడెం స్కూల్‌లో..

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం దాసా వెంకన్న అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లిలో అంబేద్కర్ యూత్ సభ్యులు విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిచారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కొడిరెక్క రాజేందర్, ఇరిగి క్రాంతి కుమార్, ఇరిగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో..

దేవరకొండ: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటరమణ, నూనె రామస్వామి తదితరులున్నారు.

ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో..

దేవరకొండ పట్టణంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి అంకూరి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోతెం సహదేవుడు, యాదగిరి, ఏసయ్య తదితరులున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

దేవరకొండలో బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుండాల అంజయ్య తదితరులున్నారు.

కొండభీమనపల్లిలో..

దేవరకొండ మండలం కొండభీమనపల్లి అంబేద్కర్ హిల్స్ వద్ద అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎర్ర కృష్ణ, అంకూరి నర్సింహ, ముదిగొండ ఎల్లేష్ తదితరులున్నారు.

ఆలిండియా సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో..

దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ గ్రంథాలయంలో ఆలిండియా సమతా సైనిక్‌దళ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు చిట్యాల గోపాల్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యేకుల అంబేద్కర్, క్రాంతి, రవి, సురేష్, మనోహర్, సురేష్ తదితరులున్నారు.

లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

లంబాడీల ఐక్యవేదిక నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో దేవరకొండలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్ష్మీ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

నాగార్జునసాగర్‌లో..

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో కోటేశ్వర్ రావు, నరేందర్, బత్తుల ప్రకాశ్, తదితరులున్నారు.

పెద్దవూరలో..

పెద్దవూర: మండల కేంద్రంలోని జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో, మండలంలోని బట్టుగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పులిమాల కృష్ణారావు, బొంగరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లిలో..

పెద్దఅడిశర్లపల్లి: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి పోతెం సహదేవుడు, మండల ఇన్‌చార్జి మారేపల్లి యాదగిరి, నరేందర్, నాగరాజు, కృష్ణయ్య, తదితరులున్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా నెల్వలపల్లి, మాల్ వెంకటేశ్వరనగర్, కుర్మేడు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సదానందం, కార్తీక్, సైదులు, వెంకటేశ్ తదితరులున్నారు.

మాడుగులపల్లిలో..

మాడుగులపల్లి: మండల కేంద్రంలో టీబీఆర్‌ఎస్ (తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి) నాయకులతో కలిసి సంఘం జిల్లా ఇన్‌చార్జి పుల్లెంల సతీష్ బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాతకోటి అరుణ్, ఉదయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు ఎమ్మార్పీఎస్, పలు సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు పోతెం సహదేవుడు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి తిరుపతయ్య, సర్పంచ్ గడ్డం శ్రీరాములు, రమావత్ రవి తదితరులు పాల్గొన్నారు. కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఇన్‌చార్జి హెచ్‌ఎం సముద్రాల శ్రీనయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవతల సైదులు, ఆంజనేయులు, బైరం లింగయ్య తదితరులున్నారు.



కొండమల్లేపల్లి: అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



హాలియా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాడుగులపల్లి: అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీబీఆర్‌ఎస్ నాయకులు



త్రిపురారం: పెద్దదేవులపల్లిలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు , ఉపాధ్యాయులు



పెద్దవూరలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



అడవిదేవులపల్లి: నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు



చింతపల్లి: నెల్వలపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వివిధ పార్టీల నాయకులు



దామరచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెద్దఅడిశర్లపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



బొమ్మకల్లు కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మాడుగులపల్లి: అకాల వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. మాడుగులపల్లి మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. వాతావరణం అనుకూలిస్తే వెంటనే కాంటాలు ప్రారంభించాలని చెప్పారు. వారి వెంట డీఎంసీఎస్ నాగేశ్వర్‌రావు, డీటీసీఎస్ జావిద్, తాహసీల్దార్ జమీరొద్దీన్, ఆర్ఐ రేణుక, సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

మాలధారులకు అన్నదానం

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయంలో బుధవారం కేసీయా తండా సర్పంచ్ రమావత్ జ్యోతి, దస్రునాయక్ దంపతులు, కొండమల్లేపల్లి వ్యాపారి కాంశెట్టి భాగ్యలక్ష్మి, శేఖర్ దంపతులు అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలను అయ్యప్ప మాలధారులు సన్మానించారు. కార్యక్రమంలో భూతరాజు సైదులు, సత్తయ్య, నగేశ్, శివ, గణేశ్, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

వైన్ షాపును తరలించాలని నిరసన

మిర్యాలగూడ అర్బన్: అపార్ట్‌మెంట్, స్కూల్ దగ్గర్లో ఏర్పాటు చేసిన వైన్ షాపును తీసేయాలని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. నివాసాలకు సమీపంలో వైన్ షాపును ఏర్పాటు చేయడం వలన కాలనీవాసులతో పాటు సమీపంలోనే స్కూల్ ఉండటంతో విద్యార్థినులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్ షాపును తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తుండగా.. ఎక్సైజ్ ఎస్ఐ కాలనీవాసులతో ఫోన్‌లో మాట్లాడారు. కాలనీవాసులకు ఇబ్బందులు కలుగుతుందని నిర్ధారణ అయితే వెంటనే వైన్ షాపును తీసివేయిస్తామని హామీ ఇచ్చారు.

ముతవల్లిగా కలీముల్లాను కొనసాగిస్తూ ఉత్తర్వులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని అశోక్‌నగర్‌లో గల మస్జీద్ అలిఫియ ముతవల్లిగా ఎండీ కలీముల్లాను కొనసాగిస్తూ మిర్యాలగూడ జూనియర్ సివిల్ కోర్టు నవంబర్ 28న తీర్పు వెలువరించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ.. కొంతమంది తనకు, మస్జీద్‌కు ఎలాంటి సంబంధం లేదంటూ మస్జీద్‌ను ఆక్రమించుకున్నారని, దీంతో తాను 2020 ఆగస్టు 13న కోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో తాను మస్జీద్‌కు వెళ్లగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట హాఫీజ్ ఇస్‌హక్, మోహియోద్దీన్ తదితరులున్నారు.

గ్రామ కల్యాణలక్ష్మి సాయం అందజేత

పెద్దవూర: మండల పరిధిలోని బసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ చెందిన సర్పంచ్ నరాల కొండయ్య స్వతహాగా గ్రామ కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టి గ్రామంలోని ఆడపిల్లల వివాహానికి తన వంతుగా రూ.5016 ఆర్థికసాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. గ్రామానికి చెందిన కట్టెబోయిన పద్మ –వెంకటయ్య దంపతుల కుమార్తె వినీలా వివాహం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన వివాహానికి హాజరై గ్రామ కల్యాణలక్ష్మి పథకం కింద పెళ్లి కూమార్తెకు రూ.5016 ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ తుడుం అంజయ్య, గ్రామస్తులు తలారి పరమేష్, నరాల రమణకిషోర్, శ్రీరాములు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ టౌన్: తెలంగాణలో ఏర్పాటు కానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు నూతన కేబినెట్‌లో ప్రత్యేక స్థానం కల్పించాలన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ విజయానికి బీసీలు చేసిన కృషిని గుర్తించి బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తానన్న బీసీ కుల గణనను ప్రారంభిచాలని కోరారు. బీసీల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, అంజియాదవ్, రాంబాబుయాదవ్, వంశీ, రమేష్, వెంకటేష్ తదితరులున్నారు.

అకాల వర్షం.. అతలాకుతలం



రాగడప గ్రామ పరిధిలో నేలవాలిన వరి పైరు

త్రిపురారం: మిచాంగ్ తుపాను కారణంగా త్రిపురారం మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో గత రెండు రోజుల నుంచి ఏడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. దీంతో గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి పంట తడవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వ్యవసాయ అధికరులు గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు.

విద్యుత్ అంతరాయంతో ప్రజల ఇక్కట్లు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణ పరిసరాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం రాత్రి 7గంటల వరకు పలుమార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంగళవారం రాత్రి 7గంటలకు పోయిన కరెంట్ రాత్రి 10:15 నిమిషాలకు వచ్చింది. ఆ తర్వాత రాత్రి 11:15 నిమిషాలకు పోయిన కరెంటు బుధవారం ఉదయం వరకు రాలేదు. విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించడంతో బుధవారం ఉదయం 15 నిమిషాల పాటు కరెంట్ వచ్చింది. ఆ తర్వాత 33కేవీ బ్రేక్ డౌన్ కావడంతో కరెంటు పోయి రాత్రి 7గంటల వరకు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ అంతరాయంతో ట్యాంకుల్లో నీళ్లు లేక కొంత మంది, సెల్‌ఫోన్లకు చార్జింగ్ లేక మరికొంత మంది, ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ ఇలా పోని కరెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విద్యుత్ కోతలు ప్రారంభమయ్యాయని కాలనీల్లో చర్చించుకోవడం గమనార్హం.

సులభంగా అర్థమయ్యేలా బోధించాలి

మిర్యాలగూడ: ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని మిర్యాలగూడ మండలంలోని దిలావర్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్ ప్రిన్సిపాల్ కేతావత్ సైదానాయక్ అన్నారు. బుధవారం దామరచర్ల, వేములపల్లి, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల తెలుగు భాషా ఉపాధ్యాయుల ప్రాథమికోన్నత స్థాయి పాఠశాల సముదాయ సమావేశం దిలావర్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటేనే విద్యార్థులకు బోధించగలుగుతారని అన్నారు. తెలుగు భాషపై పట్టు ఉంటేనే మిగిలిన విషయాలు సులభంగా నేర్చుకోగలుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ గుడిపాటి కోటయ్య, ఉప్పల పద్మ, నందికొండ చంద్రయ్య, రావిరాల అంజయ్య, ఉపాధ్యాయులు శ్రీను, గోపి, మధుసూదన్, లక్ష్మణ్, జానయ్య, బాబు, పద్మ, రమాజ్యోతి, రాజ్యలక్ష్మి, జ్యోతి, యుగంధర్‌రెడ్డి, నాగయ్య, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రాధ, జయమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డులు ప్రజా సేవలో ముందుండటం గొప్ప విషయం



హోంగార్డు ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ అర్బన్: హోంగార్డులు ప్రజా సేవలో ముండటం గొప్ప విషయమని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అన్నారు. బుధవారం 77వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆశాజ్యోతి మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో హోంగార్డుల సంఘం నాయకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో హోంగార్డు యూనియన్ సబ్‌డివిజన్ అధ్యక్షుడు కోడిరెక్క కిరణ్‌కుమార్, సర్కిల్ అధ్యక్షుడు వనం వెంకట్, వన్‌టౌన్, టూటౌన్ సీఐలు రాఘవేందర్, నరసింహారావు, నరసింహ, సాయిరెడ్డి, కొండలు, మధు, వెంకన్న, గోపి, వెంకటేశ్వర్లు, బాల్‌సింగ్, నీల తదితరులున్నారు.